# పరిష్కారం

**కుటుంబ భారం మోయలేక యాదయ్య ఆత్మహత్య...**

**అనే నల్లటి అక్షరాలతో ఉదయం ఆరు కాకుండానే వార్త మోసుకొచ్చింది న్యూస్‌పేపర్.**

**అక్కడే ఇంజనీరింగ్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న మౌనిక పేపర్‌ను చేతిలోకి తీసికొని వివరాలు చదివింది. 'అయ్యో పాపం ఎవరో ఏమిటో' అనుకుంటూ.**

యాదయ్య (38) ఇటీవలే వేరే ప్రాంతం నుండి వచ్చి తనకున్న భార్య, ఒక్కగానొక్క ఆడపిల్లతో నగరం చేరాడని. ఒక రోడ్డు వారగా 'టీ' సమోసాలాంటివి అమ్ముతూ ప్రశాంతంగా బతికేవాడని. ఎంతో మంచిదనం, మర్యాద కలిగిన వ్యక్తి అని తెలిసినా నిన్నటి రాత్రి ఏదో విషయంపై భార్యాభర్తకు వాగ్వివాదం జరిగిందని దాంతో ఈ ఆత్మ హత్య జరిగిందని వార్తలోని సారాంశం. అదే విషయంపై అక్కడే చేరిన ఇరుగుపొరుగువారి డిస్కషన్ కూడా మొదలయ్యింది. ముగ్గు వేస్తూ, 'మగవాడు అన్నాక కుటుంబ భారం మోయకుంటే జరుగుతుందా?' అని వనజ. 'అసలు చేతగానివాడు పెళ్ళి ఎందుకు చేసుకున్నాడో' అని శారద. 'అసలేం జరిగిందో మనకెలా తెలుస్తుంది?' అంటూ మౌనిక తల్లి నీరజ. ఇలా తలో ఒకరు ఒక్కోరీతిగా సంభాషిస్తూ ఈ విషయాన్ని ఎవరికిష్టమొచ్చిన రీతిలో వాళ్ళు నిర్ణయించుకొని ఎవరి పనిపై వాళ్ళు వెళ్ళిపోయారు.

అందరూ వెళ్ళినా మౌనిక మనసు మాత్రం వారందరి మాటల్ని గుర్తు చేసుకుంటూ ఇందులో ఏది నిజమై ఉంటుంది? అయినా ఆత్మహత్యకు ఎంత ధైర్యం ఉండాలి? ఆత్మహత్య చేసుకొనేటంతగా కష్టాలెందుకు రావాలి? ఈ మధ్య ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి. వీటన్నిటికీ కారణం తెలివితక్కువతనమా లేక బతుకుపై విరక్తి కారణమా ఏదీ అర్థం కాలేదు. అంతలో వెనకగా దీపిక కళ్ళు మూయడం మౌనిక గుర్తించటంతో ఒక్కసారిగా ఆలోచనలు పటాపంచలయ్యాయి.

రావుబహద్దూర్
ఆదెళ్ళ రంగనాయకులు
నాయుడు
ఆదెళ్ళ శ్రీరామమూర్తి
నాయుడు మెమోరియల్
చారిటబుల్ ట్రస్ట్ మరియు
ప్రియదత్త వారపత్రిక
నిర్వహించిన
కథల పోటీలో
ప్రత్యేక బహుమతి
పొందిన కథ

**– శైలజా మిత్ర**



"అరె! ఎలా గుర్తు పట్టావు మౌనీ?" అంది నవ్వుతూ దీపిక కాస్త ఆయాసంగా.

"ఇందులో కష్టపడాల్సింది ఏముంది? ఇలాంటి అల్లరి పనులు చేయటం నీకూ అలవాటేగా" అంది చిరు కోపంతో మౌనిక.

"అబ్బా సరేలేవోయ్ ఇంతకీ నీ డ్రీమ్ బాయ్ గురించి ఆలోచిస్తూ ఉంటే నేనేమయినా చెడగొట్టేనా? ఏంటి? అంత చిరాగ్గా ముఖం పెట్టావు?" అంది.

"ఛీ ఛీ నీకెప్పుడూ అవే ఆలోచనలు. నేను ఈ వార్తలోని విషయాన్ని గూర్చి ఆలోచిస్తూంటే"

"వార్తా అదేం వార్త? నా స్నేహమయి మౌనిక కాలాన్ని కొన్ని నిమిషాలపాటు స్తంభింపచేసిన వార్త ఏమిటి?" అంటూ నాటకీయంగా చేతిలోని పేపర్ లాక్కుంది చనువుగా దీపిక.

"అబ్బ ఇదేమయినా కొత్తా మౌనీ.. తెల్లవారితే పేపర్ నిండా ఇవేగా.. ఎక్కడో రైతు ఆత్మహత్య. మధ్య తరగతి కుటుంబాన్ని మోయలేక మరొకరు ప్రేమజంట ఆత్మహత్య... ఇలా లేనిదేరోజు చెప్పు? ఏదో "గాంధీ చనిపోయాడా?" అన్నట్లుంది నీ ఆశ్చర్యం.. ఆలోచన..." అంది నెత్తిపై చిన్నగా దెబ్బ వేస్తూ దీపిక.

"నిజమే దీపూ... కానీ ఇలాంటి వార్త చదివినప్పుడల్లా నాకు ఇలాంటి ఆలోచనలు రావటం అలవాటుగా మారింది. ఈమధ్య రైతుల ఆత్మహత్యలే తీసుకో. అలా ఎందుకు చనిపోవాలి? ప్రతి కష్టానికీ ఏదో ఒక మార్గం ఉంటుంది కదా! అంతమాత్రం కూడా తెలియకుంటే ఎలా? ఒకపక్క కొత్త ప్రభుత్వం రైతులకు ఎన్నో చేస్తామని, పాత కరెంటు బకాయిలు రద్దు చేస్తామని, కష్టంలో ఉన్న రైతుల్ని ఆదుకుంటామని పబ్లిక్‌గా చెబుతూనే ఉన్నారుగా మరి. అవన్నీ వింటూ వీళ్ళలా పిరికివాళ్ళలా ఆత్మహత్యలు చేసుకోవటం ఎంతవరకు సమంజసం. అంటే ఆ హామీలు వీళ్ళదాకా చేరటం లేదా? అసలు ఏమవుతోంది? ఆవేశంగా అంది మౌనిక.

అవన్నీ విన్న దీపిక తన మాటల్లో యదార్థం గ్రహించి "నిజమే.. మౌనీ నువ్వు ఆలోచిస్తున్నది నిజమే. అయినా రైతు అంటే దేశానికి వెన్నెముకలాంటివాడు. అలాంటి రైతుకు చదువు సంధ్యలు ఉండవు. ఎక్కడో ఒకరిద్దరు తప్ప దాదాపు అందరూ అజ్ఞానులే. వారు ఈ సంవత్సరం పంట వేస్తారు. అది మొత్తం వాళ్ళ చేతికి రావాలనుకుంటారు. వస్తుందని ఖచ్చితంగా నమ్ముతారు. అది వారి నమ్మకం. అలా కాకుండా ఒకవేళ ఏ వానయినా వచ్చి ఏ ఈదురు గాలో వచ్చి పంట నష్టం కలిగితే ఎలా? అనే రెండో ప్రశ్న వేసుకోరు. ఆ ప్రశ్నకు సమాధానం, తట్టుకొనే శక్తి, బయటపడే మార్గం ఆలోచించరు. అందుకు విజ్ఞానం, మనోధైర్యం ఎంతో అవసరం అని వారు గ్రహించరు. దాంతో వారి అంచనాలకు తారుమారు ఏదయినా జరిగితే ఇక జీవితమే లేదు అనుకునే అమాయకులు. ఒక పక్క దరిద్రం, మరోపక్క అజ్ఞానం. రెంటికీ తట్టుకునే శక్తి లేక, సమాధానం చెప్పుకునే ధైర్యం లేక చావును ఆహ్వానిస్తారు. తాను చనిపోతే అన్ని సమస్యలకు అదే పరిష్కారం అనుకుంటారు" అంది సుదీర్ఘంగా దీపిక.

"మరి.. దీనికి పరిష్కారం ఏమీ లేదా దీపూ. పాపం వాళ్ళను తల్చుకుంటూంటే నాకెంతో బాధగా అనిపిస్తోంది" అంది దీనంగా ముఖం పెట్టి మౌనిక.


"ఎందుకుండదు మౌనీ.. ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది. ఉండి తీరుతుంది. ప్రతి ప్రశ్నకూ సమాధానం ఉన్నట్లే ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంది. కానీ పరిష్కారం ఆలోచించే శక్తి కూడా లేకుండా బతికేవాళ్ళని ఏం చెయ్యాలి? ఈ సమస్యను వారికి అర్థమయ్యే రీతిలో చెప్పాలి. ఎలా అంటే ప్రతి రైతు మీడియాకి, పేపర్‌కూ అందుబాటులో ఉండరు కదా, ఉన్నా వారికి అర్థమయ్యే రీతిలో ఉండరు కదా, అందుకని ప్రతీదీ వారి దగ్గరగా వెళ్ళి చెప్పేవారు ఉండాలి. అది పాఠాలు చెప్పే టీచర్లే కావచ్చు. టీచర్లు చెప్పే ప్రతి పాఠాన్ని ఆకళింపు చేసుకునే పిల్లలు, స్టూడెంట్స్ కావచ్చు. వారి మధ్యకు వెళ్ళగలగాలి. వ్యక్తి వ్యక్తికీ తెలియజెప్పాలి" దీపిక ఆవేశంగా అంది.

"అబ్బ నిజమే దీపూ. నీ ఆలోచన బావుంది. కానీ ఈ పాటి జ్ఞానం అధికార వర్గానికి లేకుండా పోయింది ఏంటో!"

"ఉంటుంది రాజకీయం నీటిమీద తెప్పలాంటిది. ఒక వైపు బరువైతే మరో వైపు లేస్తుంది. రెండు వైపులా బాలన్స్ చేసికొని నడపగలిగే నాయకుడు ఇలాంటి పొరపాట్లు లేకుండా చూడగలడు. దేశంలో ఏదో ఒక మూల సమస్య వస్తే దానికోసం ఎంతో శ్రమించి సాధించగలడు. దేశమంతా సమస్యల వలయం అయితే దేనిపై శ్రద్ధ వహించగలరు? ఒక వైపు పదవి కాపాడుకోవటం. మరోవైపు దేశాన్ని సుభిక్షంగా ఉంచటం అనేది రెండు కత్తులు ఒకే ఒరలో పెట్టుకోవటం లాంటిది. సాధించటం కొంచెం కష్టతరమే" అంది

## ఇప్పుడే పరిస్థితి ఏంటో?

సమాజంలోని చెడు గురించి, పైరసీ క్యాసెట్ల గురించి, అదే పనిగా లెక్చరర్లిచ్చే సినీ దర్శకుడు తేజకి ఎదుటి మనిషిని గౌరవించాలన్న విషయం సరిగ్గా తెలిసినట్లు లేదు. ధైర్యం సినిమా షూటింగ్ సమయంలో కొత్త నటుడు నవీన్ రెడ్డి సరిగ్గా నటించడం లేదని కొట్టాడట తేజ! అంతేగాక చిత్రం కార్యాలయానికి పిలిపించుకుని రెండు రోజులు గదిలోనే పెట్టి బంధించినట్లు నవీన్‌రెడ్డి పోలీసులకి ఫిర్యాదు చేశాడు. తరువాత కథ ఎలా నడవనుందో చూద్దాం!



మౌనిక వాళ్ళ అమ్మ అందించే కాఫీ కప్పు అందుకుంటూ దీపిక.

"నమస్తే ఆంటీ" అంది దీపిక.

"నమస్తే తల్లీ పరీక్షలు బాగా రాస్తున్నారా?"

"రాస్తున్నాం ఆంటీ..."

"మరి ఏంటో దీర్ఘ చర్చలో మునిగినట్లున్నారేంటి?"

"మరేం లేదాంటి మౌనికకు" అని పూర్తి చేసేంతలో..

"మా మౌనికకు అన్నీ అనవసరపు ఆలోచనలే. చెప్పేవాళ్ళు ఉంటే ప్రశ్నలు అడుగుతూనే ఉంటుంది. చిన్నతనం నుండి అలవాటు" అంది నవ్వుతూ ఖాళీ కప్పులు అందుకుంటూ.

ఇకపై మాటలు పెంచలేదు దీపిక మరెక్కడికి దారితీస్తుందనే భయంతో...

"బాగా చదువుకోండి. దీపూ మొన్న సెమీఫైనల్ పరీక్షల్లో.. నీకు తక్కువ మార్కులు వచ్చాయని తెలిసింది. జాగ్రత్తమ్మా ఇది ఆఖరు సంవత్సరం. ఏదో విధంగా గట్టెక్కితే చాలు. కంబైండ్‌గా స్టడీస్ చేసేస్తున్నారనే మాట చాలదు. ఇద్దరూ కంబైండ్‌గా ర్యాంకులు తెచ్చుకోవాలి. సరేనా" అంటూ లోపలికి దారితీసింది నీరజ.

❋ ❋ ❋

మౌనిక, దీపిక ప్రాణస్నేహితులు. చిన్నతనం నుండి కలిసి పెరిగారు. కలిసి చదువుకొని ఇప్పటిదాకా కలిసే చదువుతున్నారు. మౌనికకు అనుక్షణం భయం. దీపికకు ప్రతీదీ సులువుగా సాధించగల తత్త్వం ఉన్నా చదువులో మాత్రం మౌనికదే ప్రథమస్థానం. దీపిక మాత్రం ఏదో చదివాననిపించుకుంటుంది. కారణం అడిగితే నవ్వుతూ కొట్టిపారేస్తుంది. పైగా నాకు లోకజ్ఞానం ఎక్కువ. నీకు బుక్ నాలెడ్జ్ తప్ప ఏముందంటూ సరదాగా వాదిస్తుంది. వారిద్దరి వాగ్వివాదం నీరజకు, మరోపక్క దీపిక తల్లి శారదకు సరదాగా ఉంటుంది. బహుశా తండ్రి లేకపోవడంవల్ల మౌనికకు భయం. బాధ్యత ఎక్కువై అల్లారుముద్దుగా పెరుగుతున్న దీపికకు ధైర్యం ఆనవాయితీగా వస్తోంది.

## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనించ కోరతాము.

★ కథ అర రావు సైజులో 3 పేజీలు మించరాదు.

★ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. – ఎడిటర్

❋ ❋ ❋

పరీక్షలయ్యాయి. ఇక ఎలా రాశామనే డిస్కషన్..

ఎన్ని మార్కులు వస్తాయి? ఎన్నో ర్యాంకు వస్తుందనే టెన్షన్ లాంటివి మౌనికకు మామూలే.

"మౌనీ"

"దీపూ రా ఊర్నుంచి ఎప్పుడు వచ్చావు.. రాగానే ఫోను చెయ్యొచ్చుగా" అంది విసుగ్గా ముఖం పెట్టి.

"అబ్బ మౌనీ.. నీకు మీ అమ్మవాళ్ళు మౌనిక అనే పేరుకు బదులు 'అలకనంద' అని పేరు పెట్టాల్సింది. లేకపోతే ఏంటి? నేను ఎందుకు ఊరు వెళ్ళాల్సి వచ్చిందో తెలుసు. రాగానే నేను నీకెందుకు ఫోను కూడా చెయ్యలేకపోయానో తెలిసి కూడా రాగానే నువ్వు కోప్పడుతున్నావంటే ఏం అనాలి? నీకెప్పుడూ నాపై అలగటం అలవాటైపోయింది, నవ్వవే ప్లీజ్" అంటూ గడ్డం పట్టుకొని బతిమలాడింది దీపిక.

దాంతో కాస్తా తగ్గాక మౌనిక "సరేలే ఏదో సరదాగా అన్నాను. సరే ఇంతకీ పెళ్ళికొడుకు ఎలా ఉన్నాడు?" అడిగింది చెవిలో మెల్లగా.

"దానికంత రహస్యం దేనికీ? పెళ్ళికొడుకు ఎవరైనా నచ్చరని నీకు ముందే చెప్పానుగా."

"అదేం? ఇన్నాళ్ళూ నువ్వేదో సరదాగా అన్నావని అనుకున్నా"


"సరదాలు ఈ విషయంలోనా మౌనీ?"


"ఏమో నాకేం తెలుసు. నీకు అన్నీ సరదాలేగా.. పైగా నువ్వే అంటావుగా అన్నిటినీ లైట్‌గా తీసుకోవాలని. అందుకని" .. అంటూ దీపికవైపు చూసి నిర్ఘాంతపోయింది. కారణం ఆ కళ్ళ నిండా నీళ్ళు. "దీపికా నీ కళ్ళల్లో నీళ్ళు ఏమయింది?" కంగారుగా అడిగింది మౌనిక.

"మరేం లేదు."

"లేదు ఏదో ఉంది. నీలో చాలా ఉంది. నువ్వు నాకు చెప్పకుండా ఏదో దాస్తున్నావు"

"లేదు మౌనీ ప్రత్యేకించి ఏమీ లేదు. నీకు తెలుసుగా నేను ప్రణయ్‌ను ప్రేమించానని."





# స్వాతంత్ర్య దినోత్సవం

ఎర్రకోటపై ఎగిరింది త్రివర్ణపతాకం
ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల
త్యాగఫలం
ప్రతిబింబించే భారతీయుల సమైక్య
పోరాటం
ప్రతిధ్వనించె 'వందేమాతర' జాతీయ
గీతం!!
అంబర వీధిలో వీక్షించే విచిత్ర
విన్యాసాలు
వైమానిక దళాల నిరంతర కృషికీ
నిదర్శనాలు
వివిధ ప్రభుత్వ జాతీయ శకటాల
ప్రదర్శనలు
భారతీయ సాంకేతికశాస్త్ర ప్రగతికి
సోపానాలు!!
వీరజవానుల పలు సైనిక కవాతుల
దృశ్యాలు
భరతమాతకు సమర్పించు
వీరాభివందనాలు
రాజధాని వీధుల్లో ముందుకు
సాగే పదాతిదళాలు
నిరంతరం కొనసాగే సరిహద్దు
భద్రతా వలయాలు!!
క్రమశిక్షణతో కొనసాగే బాలల
నృత్యకళారీతులు
భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే
దిశానిర్దేశాలు
జాతినుద్దేశించి ప్రసంగించే ప్రధాని
ప్రవచనాలు
భారతీయుల హృదయాల్లో నర్తించే
దేశభక్తి భావాలు!!
భరతజననీ! నీకిదే మా
హృదయపూర్వక స్వాగతం
'జనగణమన' ఆలపిస్తూ వందన
సమర్పణ అర్పిద్దాం!!

– తంగెళ్ళ పాండురంగశర్మ

"అవును చెప్పావు. అయితే ఏమయింది? ఆ మధ్య నువ్వు ఇంట్లో కూడా చెప్పానన్నావు కదా!"

"చెప్పాను"

"ఒప్పుకోలేదా?"

"ఒప్పుకోలేదు కాబట్టే కదా వేరే పెళ్ళి చూపులు చూశారు"

"అవును కదా మరి, ఏం చెయ్యదలిచావు? కనీసం ఈ విషయం ప్రణయ్‌కైనా తెలుసా?"

"తెలుసు."

"తెలిసి తనేమీ సలహా ఇవ్వలేదా?"

"ఇచ్చాడు"

"ఏమని?"

"వారంలోగా వస్తానని నన్ను పెళ్ళిచేసుకుంటానని"

"మరింకేం? మరి ఆ కన్నీళ్ళెందుకు?"

"అబ్బే ఏం లేదు. నీకు నేను దూరం అయిపోతానేమోనని" అంది గద్గదంగా దీపిక.

"ఛ ఊరుకో దీపూ ఈ ప్రపంచంలో ఎవరూ మనల్ని వేరు చేయలేరు. పెళ్ళయితే విడిపోతామని బాధపడుతున్నావా? అలా అనుకుంటే రేపు నా పెళ్ళి కూడా అవుతుందిగా. అప్పుడైనా మనం విడిపోవాలిగా దీపూ.. నీకు ఏడుపు, బేలతనం నప్పలేదు. నువ్వలా బాధపడితే నాకెవరు దిక్కు? తోడపుట్టకపోయినా మానసికంగా మనం తోబుట్టువులకంటే ఎక్కువగా ఉన్నాం. నా దగ్గర దాపరికం పెట్టుకున్నావంటే నాకెంత బాధగా ఉందో తెలుసా?" అంది దగ్గరకు తీసుకుంటూ మౌనిక.

"నిజమే మౌనీ నువ్వు నా వయసుదానివే అయినా సున్నిత మనస్తత్వం ఉన్నదానివి. నువ్వు పేపర్లో చూసే వార్తలే. విని తట్టుకోలేక రోజువారీ పనులకు దూరం అవుతావు.. అలాంటిది" అనే లోపే..

"వద్దు దీపూ నువ్వు బాధపడితే నేను చూడలేను. నువ్వు నాకెప్పుడూ సలహాలివ్వ గలగాలి. శాసించాలి. అదే నీకు అందం. రేపు ప్రణయ్ రానీ అతను నాకేం కొత్త కాదుగా, నే మాట్లాడతా " అంది ఆరిందలా మౌనిక.

"ఏమని?"

"దీపును నానుండి ఎప్పుడూ దూరం చేయవద్దని, నిన్ను కళ్ళ నీళ్ళు పెట్టనిస్తే ఊరుకునేది లేదనీ" అంటూంటే మౌనిక అమాయకత్వానికి విరగబడి నవ్వింది.. నవ్వింది నవ్వుతూనే ఉంది.

❋ ❋ ❋

"ప్రేమించినవాడు మోసం చేశాడని అబల ఆత్మహత్య" మళ్ళీ తాజా వార్త. ఇది వార్త కాదు గుండెల్ని పిండిచేసే నిజం. దీపిక మరణం జీర్ణించుకోలేకపోతోంది మౌనిక. తాను ప్రాణంగా ప్రేమించిన.. ప్రేమించబడిన దీపికను గర్భవతిని చేసి విదేశాలకు వెళ్ళిపోయిన ప్రణయ్ (30) ఇక ఆపై చదవలేకపోయింది. "మౌనీ! ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం ఉంటుందని గట్టిగా తెలియజెప్పిన దీపికకు పరిష్కారం ఇదా? ఏ విషయం అయినా ఏ సమస్య అయినా పరిష్కారం కోసం వెదకాలే తప్ప పిరికివారిలా ఆత్యహత్య చేసుకోకూడదు అనే దీపికకు అంతగా తీరలేని సమస్యా?" వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"నువ్వు నిన్న ఏడిస్తే.. ఈ రోజు నేను ఏడుస్తున్నాను దీపూ.." అంటూ...

❋ ❋ ❋

ఆత్మహత్య! ఆత్మహత్య! ఎందుకు? ఎవరికోసం.. ఆత్మహత్య చేసుకునేందుకు జన్మ ఎందుకు? అసలు ఆ హక్కు ఎవరికి వారే తీసుకుంటే దీనికి అంతం ఏది? ప్రతి సమస్యకూ పరిష్కారం వెదుక్కుంటే తప్పక దొరుకుతుందని అందరికీ తెలియజెప్పాలి" అనే దీపిక మాటను, అది ఎవరో కాదు "నేనే మొదలుపెడతాను. ఆత్మహత్యలకు అంతం పలుకుతాను" అనుకొని స్థిరనిశ్చయంతో ముందుకు ధైర్యంగా అడుగేసింది మౌనిక.

ఆమె ఇప్పుడు బేలకాదు అబల అంతకంటేకాదు. జీవితాన్ని అందంగా తీర్చి దిద్దే మహిళ.. ఆదర్శమహిళ. ❋